నేటి దినపత్రిక
సూర్య
సోమవారం25
డిసెంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# ఎమ్మెల్యే అనిల్"వ్యూహం"..!!





## మహిధర్ రెడ్డి, రామిరెడ్డిలతో భేటీ...?

## - పార్టీ ఆదేశంతోనే అడుగు లా..!

**నెల్లూరు, మేజర్ న్యూస్** మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ జిల్లాలోని ఎమ్మెల్యేలను కలవడంలో ఆంతర్యం ఏమిటి.. ఎప్పుడు తన నియోజకవర్గం పై దృష్టి పెట్టే అనిల్.. ఒక్కసారిగా ఎమ్మెల్యే లందరి తో భేటీ కావడం వెనక రహస్యం ఏమిటి.. పార్టీ ఆదేశాల మేరకే ఆయన అడుగులు వేస్తున్నారా.. ఇదే జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది.. జిల్లా అధికార పార్టీ లో ఐక్యత రాగం కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో సమిష్టిగా పని చేస్తే తిరిగి క్లీన్ స్వీప్ చేసే అవకాశం ఉందని అపార్టీ నేతలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ ముందుగా రంగంలోకి దిగారు. ప్రతిపక్ష విమర్శలను తిప్పికొట్టేందు కు వ్యూహరచన చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటివరకు జరిగింది ఒక ఎత్తు.. ఇక జరగబోయేది మరో ఎత్తు

మిగతా 2లో

## యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర -ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి

ఆడుదాం ఆంధ్రకు మద్దతుగా జిల్లా వైఎస్ఆర్సిపి యూత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

జిల్లా వైకాపా యూత్ అధ్యక్షులు మంగలపూడి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ

యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర

ఆడుదాం ఆంధ్ర ద్వారా గ్రామీణ క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభకు గుర్తింపు





# యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర -ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి




**నెల్లూరు,మేజర్‌న్యూస్:** s కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఏయంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, తదితరులు హాజరయ్యారుఆడుదాం ఆంధ్ర ర్యాలీలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కమిటీ నాయకులు రాజశేఖర్ రెడ్డి , కృష్ణతేజరెడ్డి, ఇంద్రాసేన గౌడ్ ,శ్రీనివాసయాదవ్, రఫీ, వెంకటరెడ్డి, అనీల్ , పాశం తిరుపతి , బాబు , వంశీ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది



## మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి

**సూర్య మేజర్ న్యూస్ :**వరిగొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి కాకాని...విద్యార్థి జీవితంలో చదువు, క్రీడలు రెండు కళ్ళలా సమానమైన పాత్ర పోషిస్తాయని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన రెడ్డి అన్నారు. ఆదివారం తోటపల్లి గూడూరు మండలం వరిగొండ గ్రామంలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించారు. 40 లక్షల వ్యయంతో ధాన్యం స్థిరీకరణ కేంద్రాన్ని సిమెంట్ రోడ్లు డ్రైన్లు ప్రారంభించారు. అనంతరం శాస్త్ర ఫార్మాశీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర అవగాహనా కార్యక్రమంలో మంత్రి కాకాణి పాల్గొన్నారు.తొలుత 8 వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్ లను మంత్రి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ట్యాబ్ తీసుకున్న విద్యార్థిని ప్రభుత్వానికి కృతజ్ఞతాపూర్వకంగా ఆంగ్లంలో చేసిన ప్రసంగం విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని మంత్రి కొనియాడారు.అనంతరం వరిగొండ గ్రామానికి మంజూరైన 971 కుటుంబాలకు చెందిన నూతన ఆరోగ్యశ్రీ కార్డులను మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో చదువు, క్రీడలు రెండు కళ్ళలాంటి వని, అందుకనే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్టుగానే, విద్యార్థుల్లో దాగున్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి ఆశయంతో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు వివిధ విభాగాల్లో క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. 15 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఈ క్రీడల్లో పాల్గొన వచ్చునన్నారు. యువత కు మంచి అవకాశమని, జట్టుగా ఆడాలనే క్రీడా స్ఫూర్తి తర్వాతి జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ధీటుగా ఎదుర్కోవడానికి ఉపయోగపడుతుందన్నారు. సమాజంలో మార్పు రావడం కోసం ఇటువంటి క్రీడలు ఎంతో ఉపయోగకరమన్నారు. గ్రామ సచివాలయం స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు 5 రకాల ఆటలపోటీలు నిర్వహిస్తామని, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి ల్లో నగదు బహుమతులు కూడా అందజేస్తున్నామన్నారు. పిల్లలలో క్రీడాస్ఫూర్తిని నింపి, మెరుగైన క్రీడా సమాజం నిర్మాణానికి పునాదిగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు ఆర్డీవో మలోల మాట్లాడుతూ యువత ఆరోగ్యంగా, ఆనందంగా ఉండటానికి, వారి ఫిట్నెస్ను పెంపొందించుకునేందుకు రూపొందించిన కార్యక్రమం ఆడుదాం ఆంధ్ర అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగే క్రీడల పండుగలో గ్రామాల్లో ఉండే ప్రతిభ బయటపడేందుకు మంచి అవకాశమన్నారు.సర్వేపల్లి నియోజకవర్గ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ ప్రత్యేక అధికారి, డి పి ఓ సుప్రజ మాట్లాడుతూ టెక్నాలజీ రావడంతో ప్రతి ఒక్కరూ ప్రకృతితో అనుబంధం కోల్పోయారన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా లభించిన స్ఫూర్తితో యువత కు క్రీడల పట్ల ఆసక్తిని పెంచాలనే ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 1790 టీములు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో యం పి డి ఓ ప్రత్యూష, తాసిల్దార్, ఈవో ఆర్ డి నారాయణరెడ్డి, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత వైసీపీ నాయకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి, ఉప్పల శంకరయ్య గౌడ్, తలమంచి సురేంద్రబాబు,గూడూరు విష్ణు మోహన్ రెడ్డి, సునీల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కావల్ రెడ్డి హరిచంద్ర రెడ్డి, శేఖర్ రెడ్డి, మన్నెం చిరంజీవి గౌడ్, మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, జడ్పిటిసి శేషమ్మ, ఎంపీటీసీ రాయపు సీనయ్య, జానా జగదీష్ వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి -కార్యదర్శి చక్రి



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: కాకినాడలో ఈనెల27వతేదీనుండి మూడురోజుల పాటు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జరుగనున్నాయని, ఆత్మకూరు ప్రాంతంనుండి అధికంగా ఈకార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆత్మకూరు పట్టణ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఎన్.చక్రి కోరారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చక్రి ఆధ్వర్యంలో రాష్ట్రమహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా చక్రి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్యంగా ఉందన్నారు. విద్యార్థులకు రావాల్సిన విద్యాదీవెన, వసతిదీవెనల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల27,28,29తేదీల్లో కాకినాడలో .జరుగనున్న రాష్ట్రమహాసభలకు అతిరథమహారథులు హాజరవుతారని, విద్యాసమస్యలన్నింటిని, భవిష్యకార్యాచరణను చర్చించి తగు తీర్మానాలు చేస్తారని చక్రి వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఖాదర్‌బాషా, సహాయకార్యదర్శి కార్తీక్, ఉపాధ్యక్షుడు నానీ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆత్మకూరులోని డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజిలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు. జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడుగా వై.విజయశంకరరెడ్డి(గీతాంజలికాలేజి కరస్పాండెంట్), ప్రధానకార్యదర్శిగా పి.డి ఐ.రమేష్, ఉపాధ్యక్షులుగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఏ.మధుసూధన్‌కుమార్, డి.రవీంద్రనాథ్, పి.మునికుమార్,కోశాధికారిగా క్రాంతి నారాయణరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మల్లిక శ్రీనివాసులు, జాయింట్‌సెక్రటరీలుగా బి.వెంకటేశ్వర్లు, వై.ఫణిప్రియకుమార్, డి.వంశీకృష్ణ, ఎం.పి.గాంధీ, కె.మనీష్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డిఎస్‌పివో ఆర్.కె.యతిరాజు, సూపర్నెంట్ విజయ్, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయులసంఘ అధ్యక్షుడు ఎన్.ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ మరియు జిల్లా ఫిజికల్‌డైరెక్టర్లసంఘ అధ్యక్షులు, స్థానిక డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజి పి.డి సిరిమామిళ్ళ వెంకటేశ్వర్లు, పి.డిలు పి.తిరుపతయ్య, చంద్రశేఖర్, జిల్లా నలుమూలలనుండి పలు మండలాల అధ్యక్ష,కార్యదర్శులు, బ్యాడ్మింటన్‌అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్"వ్యూహం"..!!

అన్న రీతిలో ఆయన వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వద్ద అత్యంత ప్రాధాన్యత ఉండే ఎమ్మెల్యే లో అనిల్ కుమార్ యాదవ్ ఒకరు.. మరి ఆయన కు కూడా పార్టీ ని బలోపేతం చేయడంతో పాటు.. నేతలను ఒక తాటిపై నడిపే బాధ్యత ఉంది. రాష్ట్రంలో ఎన్నికల సమీపిస్తున్న వేళ.. అనిల్ కుమార్ యాదవ్ రూటు మార్చినట్టు తెలుస్తోంది. తన గాడ్ ఫాదర్ కోసం ఒక మెట్టు తగ్గినట్లు కనిపిస్తోంది.

**– జిల్లా ఎమ్మెల్యేలతో అనిల్ భేటీ..?**

నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ జిల్లాలోని ఎమ్మెల్యేలందరితో భేటీకానున్నారు. దీనిలో భాగంగా ఆదివారం కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహేందర్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి లను కలిశారు. మరో రెండు రోజుల్లో మిగిలిన ఎమ్మెల్యేలందరితో ఆయన భేటీకానున్నారు. ఇటీవల అనిల్ తో కొందరు నాయకులు విభేదించారని, వీరి మధ్య తార స్థాయిలో గొడవలు జరుగుతున్నాయి అన్న దానిపై క్లారిటీ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. తనకు ఎవరితో గొడవలు లేవని, వచ్చే ఎన్నికల్లో పదికి పది స్థానాలను గెలిపించుకోవడమే తన లక్ష్యమని ఆయన పదే పదే పేర్కొంటున్నారు. ఈ క్రమంలో అనిల్ వ్యవహార శైలిలో మార్పు కనిపిస్తోంది. మరి ఆయన ప్రయత్నాలకు అందరూ సహకరిస్తారా.. అన్నదానిపై చర్చ సాగుతోంది. మొత్తం మీద అధికార పార్టీలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. కాగా అనిల్ ప్రయత్నం ఫలిస్తుందో లేదో.. వేచి చూడాలి.

### యేసుప్రభు ఆశీస్సులు చంద్రబాబుకు ఉండాలి

**- ప్రీక్రిస్మస్ వేడుకలకు హాజరైన మాజీ మంత్రి నారాయణ, రమాదేవి దంపతులు**

**- నెల్లూరు 6వ డివిజన్‌లో అట్టహాసంగా ప్రీక్రిస్మస్ వేడుకలు**

**- నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేసిన మాజీ మంత్రి నారాయణ దంపతులు.**



**నెల్లూరు మేజర్ న్యూస్:**మహోన్నతుడైన యేసుప్రభు ఆశీస్సులతో 2024 ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయం సాధించాలని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులు ఆకాంక్షించారు. శనివారం రాత్రి నెల్లూరు 6వ డివిజన్ పరిధిలోని ఉడ్‌హౌస్‌సంఘంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా యేసుప్రభువుకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఫాస్టర్లు దైవసందేశాన్ని వినిపించారు. పేదప్రజల నడుమ నారాయణ దంపతులు కేక్ కట్ చేసి క్రీస్తు రాకను స్వాగతిస్తూ సందడి చేశారు. కేక్‌ను పేదలకు పంచిపెట్టారు. అనంతరం నిరుపేదలకు నారాయణ దంపతులు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ పాపులను రక్షించుటకు మహోన్నతుడు యేసుక్రీస్తు బెత్లెహేమ్ లోని పశువులపాకలో జన్మించారన్నారు. క్రీస్తు ఆశీస్సులతో రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయం సాధించి, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరికీ క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రభు ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో నెల్లూరునగర నియోజకవర్గ పరిధిలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ 50 వేల పైబడి మెజార్టీ సాధించాలని ప్రార్థిస్తున్నామన్నారు. ప్రజలంతా యేసు సూచించిన సత్యమార్గంలో పయనించి అరాచక వైసీపీ పాలనకు చరమగీతం పాడాలని తెలిపారు.

# లోకరక్షకుడు క్రీస్తు జన్మదినమే క్రిస్మస్.



**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకుని, ఎంతో పవిత్రంగా భావిస్తారు. జీసస్ జన్మించి నేటికి రెండు వేల ఏళ్లు దాటినా కరుణామయుడుగానూ, దయామయుడుగానూ క్రైస్తవులతో ఆరాధనలను అందుకుంటున్నాడు. రెండు వేల ఏళ్ల కిందట రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టస్ సీజర్ తన రాజ్యంలో ఎంత మంది జనాభా ఉన్నారో లెక్కించాడు. సులభంగా ఈ లెక్కలు సేకరించడానికి వీలుగా ప్రజలందరూ ఎవరి స్వగ్రామాలకు వాళ్లు డిసెంబరు 25 తేదీలోగా చేరుకోవాలని ఆజ్ఞాపించాడు. అదే సమయంలో రోమన్ సామ్రాజ్యంలోని నజరేతు పట్టణంలో ఉండే మేరీతో జోసెఫ్‌కు పెళ్లి కుదిరింది. ఒక రోజున మేరీకి గాబ్రియేల్ అనే దేవదూత కలలో కనబడి 'ఓ మేరీ! నీవు దైవానుగ్రహం పొందావు. కన్యగానే గర్భం దాల్చి ఓ కుమారునికి జన్మనిస్తావు.. అంతే కాదు పుట్టే బిడ్డకు ఏసు అని పేరు పెట్టాలని, అతడు దేవుని కుమారుడు' అని తెలియజేసింది. ఏసు అంటే రక్షకుడు అని అర్థం.దేవదూత చెప్పిన విధంగానే మేరీ గర్భం దాల్చింది. ఈ విషయం తెలిసిన జోసెఫ్ ఆమెను వివాహం చేసుకోరాదని నిర్ణయించుకున్నాడు. అయితే ఒక రోజు రాత్రి కలలో అతనికి దేవదూత కనపడి 'మేరీని నీవు విడిచిపెట్టవద్దు. ఆమె భగవంతుని వరంతో గర్భవతి అయింది. కాబట్టి ఆమెకు పుట్టే కొడుకు దేవుని కుమారుడు. తనను నమ్మిన ప్రజలందరినీ వాళ్ల పాపాల నుంచి రక్షిస్తాడు' అని పలికింది. జోసెఫ్ దైవాజ్ఞను అనుసరించి మేరీని ప్రేమతో ఆదరించాడు. ఇక, రాజాజ్ఞ ప్రకారం జోసెఫ్, మేరీలు తమ స్వగ్రామమైన బెత్లేహేమ్‌కు బయలుదేరారు. అయితే, వారు అక్కడకు చేరుకునేసరికి ఉండటానికి వసతి దొరకలేదు. చివరకు ఒక సత్రం యజమాని తన పశువుల పాకలో వారికి ఆశ్రయం కల్పించాడు. అక్కడే ఏసుకు మేరీ జన్మనిచ్చింది. ఆ రాత్రి ఆ ఊరికి పక్క పొలాల్లో కొంతమంది తమ గొర్రెల మందలకు కాపలా కాస్తున్నారు. ఆ సమయంలో ఆకాశం నుంచి ఒక దేవదూత వారి ముందుకు దిగి వచ్చాడు.ఆ దూత చుట్టూ వెలుగులు ప్రసరించడంతో గొర్రెల కాపర్లు భయపడ్డారు. 'మీరు భయపడకండి, ఒక సంతోషకరమైన శుభవార్తను తెలియజేయడానికి ఇక్కడకు వచ్చాను. ఈ రోజు బెత్లెహేమ్‌లోని ఓ పశువుల పాకలో లోక రక్షకుడు పుట్టాడు, ఆయనే మీ అందరికీ ప్రభువు, ఒక పసికందు గుడ్డల్లో చుట్టి, పశువుల తొట్టిలో అమ్మ పొత్తిళ్లలో పడుకుని ఉంటాడని, ఇవే మీకు ఆనవాళ్లని, అతడే లోకరక్షకుడు' అని చెప్పాడు. గొర్రెల కాపర్లతో ఈ విషయం గురించి చెబుతుండగానే ఆ ప్రాంతమంతా ఆకాశం నుంచి దిగివచ్చిన దేవదూతలతో నిండిపోయింది.అలా అక్కడకు వచ్చిన దేవదూతలు దేవుని స్తుతిస్తూ గీతాలు పాడి మాయమయ్యారు. గొర్రెల కాపరులు హుటాహుటిన దేవదూత చెప్పిన పశువుల పాకను చేరుకున్నారు. అక్కడ పశువుల తొట్టిలో పడుకొని ఉన్న శిశువుతోపాటు మేరీ, జోసెఫ్‌లను చూశారు. దేవదూత తమకు చెప్పిన విషయాన్ని వారు అందరికి తెలియజేశారు. అలా రెండు వేల సంవత్సరాల కిందట డిసెంబరు 24 న అర్ధరాత్రి 12 తర్వాత జీసస్ జన్మించాడు. అంటే డిసెంబరు 25న జన్మించడంతో ఆ రోజునే క్రిస్మస్ జరుపుకుంటారు.క్రిస్మస్‌కు చాలా రోజుల ముందే పండుగ సందడి మొదలవుతుంది. దీనికోసం క్రైస్తవులు తమ ఇళ్లను, చర్చ్‌లను అందంగా అలంకరిస్తారు. వెదురు బద్దలు, రంగుల కాగితాలతో ఒక పెద్ద నక్షత్రాన్ని తయారుచేసి ఇంటిపై వేలాడ దీస్తారు. అలాగే తమ ఇంట్లో క్రిస్మస్ ట్రీ ఏర్పాటు చేస్తారు. దీన్ని రంగు రంగుల కాగితాలు, నక్షత్రాలు, చిరుగంటలు, చిన్న చిన్న గాజు గోళాలతోను అలంకరిస్తారు. క్రిస్మస్ ముందు రోజు రాత్రి శాంతా క్లాజ్ ఆకాశం నుంచి ధృవపు జింకలు లాగే బండిలో వచ్చి పిల్లలకు బహుమతులు ఇచ్చి వెళ్తాడని నమ్ముతారు. అందుకోసం పిల్లలు తమ మేజోళ్లను వేలాడదీసి ఉంచుతారు. ఇలా ఉంచితే శాంతా క్లాజ్ వాటిలో బహుమతులను వేసి వెళ్తాడని నమ్మకం. క్రిస్మస్ రోజున బంధు మిత్రుల ఇళ్ళకు వెళ్లి శుభాకాంక్షలు తెలుపుతారు. క్రిస్మస్ ఏడాదికి ఒకసారి మాత్రమే వస్తుంది కాబట్టి వచ్చేటప్పుడు ప్రేమాభిమానాలను సుఖసంతోషాలను తెస్తుందని నమ్ముతారు.

## అంబేద్కర్ చిత్రపటాల పంపిణి.



**బోగోలు మేజర్ న్యూస్:**-సికింద్రాబాద్ లో నిర్వహించిన విశ్వరూప మహాసభకు బోగోలు మండలం నుంచి తరలి వచ్చి ఉద్యమంలో భాగస్వాములు అయిన ఎంఆర్పిఎస్ నాయకులకు, కార్యకర్తలకు ఆదివారం బోగోలు మండలంలోని అక్కరాజు వారి కండ్రిక గ్రామంలో బోగోలు ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి, ఎంఈఎఫ్ మండల కమిటి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల ఇన్చార్జీ బుమారి మహేష్ మాదిగ మాట్లాడుతూ అభినవ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందా క్రిష్ణ మాదిగ పిలుపు మేరకు విశ్వరూప మహాసభకు విచ్చేసి సభ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎం.యస్. పి జిల్లా ప్రచార కార్యకర్త పసుపోగు జయరాజు మాదిగ మట్లాడుతూ ఎన్నడు లేని విధంగా విశ్వరూప మహాసభకు మండలంలో వాహనం ఏర్పాటుకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాధయ్య, రమణయ్య, అజయ్, రవి, అనిత, రీనా, అనూజా, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు.



**బోగోలు మేజర్ న్యూస్:**-బోగోలు మండలం తాటిచెట్ల పాలెం గ్రామంలోని ఆంజనేయ స్వామి వారి ఉత్సవాలకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు ను ఉత్సవాలలో పాల్గొన్నారు. స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పసుపులేటి సుధాకర్ నాయకత్వంలో కావలి నియోజకవర్గం అభివృద్ధి జరగాలని భగవంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పి ఎస్ ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో కిటకిటలాడుతున్న షాపింగ్ మాల్స్.



**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:**నెల్లూరు నగరం క్రిస్మస్ సందడితో కళకళలాడుతుంది. నగరంలోని కాపు వీధి, వి ఆర్ సి సెంటర్, నర్తకి సెంటర్ సండే మార్కెట్ లోని బట్టల దుకాణాలు, కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. చర్చలన్నీ సరికొత్త హంగులతో, క్రిస్మస్ పర్వదినానికి ముస్తాబయ్యాయి. చిన్న పెద్ద షాపింగ్ లతో , నెల్లూరు అంతట క్రిస్మస్ సందడి కనిపిస్తోంది.

## కోలాట ప్రదర్శనతో దద్దరిల్లిన పిరమిడ్.



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు లోని శ్రీ వేదవ్యాసా వశిష్ట పిరమిడ్ ధ్యాన మహ శక్తి క్షేత్రం నందు కోలాట ప్రదర్శనతో, చక్కటి ఆధ్యాత్మిక గీతాలతో పిరమిడ్ దద్దరిల్లిపోయింది. అందరినీ కనులవిందుగా వారి ప్రదర్శనలు ఆకర్షించాయి. ప్రతి ఒక్కరూ ఎంతో ఆసక్తిగా ప్రదర్శనలు తిలకిస్తూ, మైమరచిపోయి ధ్యానులు కూడా వారితో కలిసి పలు నృత్యాలు ఆనందంగా ప్రదర్శించారు .అనేక పాటలు అందర్నీ అద్భుతంగా ఆకర్షించాయి .ఆదివారం - ఆత్మ జ్ఞానం కార్యక్రమంలో భాగంగా వింజమూరులోని శ్రీ వేదవ్యాస వశిష్ట పిరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్రం నందు కోలాటం కళాకారులు మరియు ధ్యానులు కలిసి చక్కగా ధ్యానం చేశారు . ధ్యాన అనుభవాలు కూడా శ్రద్ధగా విన్నారు. అందరికీ 2024 నూతన పిరమిడ్ క్యాలెండర్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి కలిగిరి నుంచి సుబ్బారెడ్డి వింజమూరు నుంచి సుబ్బారావు చక్కటి ధ్యాన ప్రసాదం అందించారు. హాజరైన ప్రతి ఒక్కరికి "శ్వాస విజ్ఞానజ్యోతి" పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో హేమలత, దొరసాని సుప్రజా రాజేశ్వరి ఉమా, స్వరాజ్యం, కృష్ణవేణి, నారాయణరెడ్డి, హజరత్, ఆచారి, కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, పెంచలయ్య ఇంకా ధ్యానులు పాల్గొన్నారు .

## సామాన్యులకు అందని కూరగాయ ధరలు

**వింజమూరు మేజర్ న్యూస్** కూరగాయ ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయి పేదవాడు రోజు కూలి పని చేసి కుటుంబాన్ని పోషించడమే కష్టమవుతున్న ఈ రోజుల్లో కనీసం కూరగాయలు కొనే పరిస్థితుల్లో కూడా లేకుండా ఉన్నారు. నిన్నటి వరకు టమోటాలు ఉల్లిపాయల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే నేడు వంకాయలు దొండకాయలు బెండకాయలు తదితర కూరగాయలు పోటీపడుతూ అందరు మెక్కుతున్నాయి ఇక పప్పు దినుసులు కొనే పరిస్థితి ఎప్పుడో పోయింది ఇక పేదవాడు కుటుంబాన్ని ఏ విధంగా పోషించాలని ప్రశ్నిస్తున్నారు వంద రూపాయలు తీసుకొని కూరగాయల మార్కెట్ కి వెళితే ఒక కిలో కూరగాయలు కూడా రావడం లేదు ఇటీవల తుఫానుకు కూరగాయల తోటలు దెబ్బ తినడంతో దూర ప్రాంతాల నుంచి దిగుమతులు చేసుకుంటున్నామని వ్యాపారస్తులు చెబుతున్నారు అందువలనే కూరగాయలదారులు పెరుగుతున్నాయని రవాణా ఖర్చులు పెరిగిపోతున్నాయని వారు అంటున్నారు సమీప ప్రాంతాలలో కూరగాయలు ఉన్నన్ని రోజులు రైతు ధర కిలో 20 రూపాయలకు మించని బెండకాయలు నేడు 80 రూపాయలకు పెరిగింది ఒక టమోటా మాత్రమే కిలో 20 రూపాయలు ఉంటే మిగిలినవన్నీ 50 నుంచి 80 లోపు ధర పలుకుతున్నాయి చుట్టుపక్కల గ్రామాలను చూస్తున్న కూరగాయలకు రైతు ధర తక్కువగా ఇస్తున్నారని మాత్రమే ఎక్కువగానే విక్రయిస్తున్నారని రైతులు తెలియజేస్తున్నారు ప్రస్తుతం ధరలు ఇలాగావంకాయలు కిలో 80 రూపాయలు బీరకాయలు 80 రూపాయలు దొండకాయలు 80 రూపాయలు బెండకాయలు 60 రూపాయలు చిక్కుడుకాయలు 80 రూపాయలు కు విక్రయిస్తున్నారు బీన్స్ కాకర క్యారెట్ దోస 40 నుండి 60 రూపాయలకు ధర పలుకుతున్నాయి ఇలాంటి పరిస్థితిలో పేదవాడు కూరగాయలు కొన్ని తినే పరిస్థితి కనిపించడం లేదని పలువురు వాపోతున్నారు



## ఉపాధ్యాయుల సమస్యలపరిష్కారానికి కృషిచేయాలి

### -ఎమ్మెల్యేకు యుటిఎఫ్ వినతిపత్రం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుల సమస్యలపరిష్కారానికి కృషిచేయాలని కోరుతూ ఆత్మకూరులో శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డికి యుటిఎఫ్ నాయకులు ఒక వినతిపత్రాన్ని శనివారం అందజేశారు. ఆత్మకూరు, ఏఎస్‌పేట, అనంతసాగరం, మర్రిపాడు మండలాల యుటిఎఫ్ నాయకులు జిల్లా నాయకుడు శివకుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ప్రతినెలా 1వతేదీన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని, అలా జరగనందున ప్రతినెలా తీవ్రంగా ఇబ్బందిపడుతున్నామని, బ్యాంకురుణాల చెల్లింపు తదితరాల్లో పెనాల్టీలుగా నష్టం కలుగుతుందని, ఉపాధ్యాయులకు రావాల్సిన అరెయర్స్‌ను 12వాయిదాల్లో చెల్లించేలా జాయింట్‌స్టాఫ్‌కౌన్సిల్ మీటింగ్‌లో ఇచ్చిన హామీ అమలు చేయాలని, పిఎఫ్, ఎపిజిఎల్‌ఐలు, సరెండర్‌లీవులు నెలనెలా క్రమం తప్పకుండా చెల్లిస్తామనిచెప్పినా నాలుగునెలలు గడిచినా చెల్లించలేదని, 11462కోట్ల రూపాయలు విడుదలచేసి ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలని వారు ఆ వినతిపత్రంలో కోరారు. వీటన్నింటిని తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి వారికి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు బి.శివప్రసాద్, యుటిఎఫ్ నాయకులు ఎం.గంగాధరం, మురళీకృష్ణ, పార్లపల్లి సుధాకరరావు, రియాజ్‌అహ్మద్, మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ బలిజ ఆత్మగౌరవసభను విజయవంతం చేయాలి

### -వెలిశెట్టి శ్రీహరిరాయల్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరులో ఈనెల25వతేదీ ఉదయం 9గంటలకు జరుగనున్న రాయలసీమ బలిజ ఆత్మగౌరవసభకు జిల్లావ్యాప్తంగా బలిజకులస్థులందరూ అధికంగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాయలసీమబలిజమహాసభ అధ్యక్షుడు, కాపురత్న, బలిజబంధు వెలిశెట్టి శ్రీహరిరాయల్ పిలుపునిచ్చారు. నెల్లూరులోని రేబాలలక్ష్మినరసారెడ్డి పురమందిరం(టౌన్‌హాల్)లో జరిగే ఈ బలిజ ఆత్మగౌరవసభలో పలుకార్యక్రమాలు నిర్వహిస్తామని, ఈసభకు మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, మాజీ ఎమ్మెల్యే, రాజంపేట టిడిపి ఇన్‌చార్జ్ బి.చెంగలరాయుడు, ప్రకాశంజిల్లా జనసేన అధ్యక్షుడు ఆమంచి స్వాములు, జనసేన నాయకులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన రాష్ట్ర అధికారప్రతినిధి తాతంశెట్టి నాగేంద్ర, ఇంకా పలువురు బలిజసంఘ, వివిద పార్టీల కులసంఘ ప్రముఖులు అతిధులుగా హాజరవుతారని శ్రీహరిరాయల్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నూతనసంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ, పేదమెరిట్ విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణీ, బలిజకుల ప్రముఖులకు ప్రతిభాపురస్కారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీహరిరాయల్ పేర్కొన్నారు. బలిజసంఘీయుల ఐక్యత, ప్రోత్సాహం లక్ష్యంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలలనుండి బలిజబంధువులందరూ అత్యధికంగా తరలిరావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీహరిరాయల్, బలిజసంఘ నాయకులు ఉమ్మడిశెట్టి కొండలరావు, ఆకుల హనుమంతరావు, అళహరి విజయ, పసుపులేటి సంధీప్, లక్కాకుల శ్రీనివాసులు, అక్కిరెడ్డి శ్రీధర్, పలుపులేటి మల్లికార్జున తదితరులు కోరారు.

# రాష్ట్రంలో అన్నివర్గాలు సంతోషంగా ఉండాలన్నదే జగనన్న లక్ష్యం





## - ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అన్నివర్గాలు సంతోషంగా ఉండాలని, అందరికీ అన్నీ సౌకర్యాలుండాలని, అందరినీ ప్రోత్సాహించాలని, అందరూ విద్య,వైద్య సౌకర్యాలు పొందాలన్నదే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక వ్యవస్థలు, అనేక కార్యక్రమాలు, అనేక పథకాలు అమలులోకి తెచ్చారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఆవరణలోని క్రీడామైదానంలో ఏర్పాటుచేసిన ఆడుదాంఆంధ్రా కార్యక్రమ అవగాహనా సదస్సులో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులను ప్రొత్సహించాలని అనేకరకాల క్రీడాపోటీలను నిర్వహిస్తుండే ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించాలని, యువతను ప్రోత్సహించాలన్న లక్ష్యంగా పెద్దఎత్తున అత్యంత ప్రతిష్టాత్మకంగా సచివాలయ స్థాయిలో ఆడుదాంఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించతలపెట్టారని, ఇప్పటికే ఆత్మకూరు నియోజకవర్గంలో ఈ క్రీడల్లో పాల్గొనేందుకు దాదాపు 24వేల మంది నమోదుచేసుకున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలుచేస్తున్నారని, ప్రజలకు పాలన చేరువచేయాలన్న లక్ష్యంగా సచివాలయ, వాలెంటరీ వ్యవస్థలను ఏర్పాటుచేశారని, విద్య,వైద్యం అందరికీ నాణ్యంగా, అందుబాటులో అందాలన్న లక్ష్యంగా అనేకానేక కార్యక్రమాలను అమలుచేస్తున్నారని, జగన్మోహన్‌రెడ్డి జనరంజకపాలన అందిస్తున్నారని, ఆయన అమలుచేస్తున్న వ్యవస్థలు, పథకాలు, కార్యక్రమాలతో అన్నివర్గాల వారు అత్యంత సంతోషంగా ఉన్నారని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొనాలని, ఆటలు, క్రీడల వలన బహుళప్రయోజనకరమని ఎమ్మెల్యే వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి క్రికెట్ బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన వాలీబాల్ పోటీలను కూడా స్వయంగా బాల్‌వేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో కె.మధులత, స్థానిక ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్,ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ షేక్ సర్దార్, చేజర్ల మండలాధ్యక్షుడు తూమాటి విజయభాస్కరరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, పొడమేకల పెంచలయ్య, గంధళ్ళ వేణు, షేక్ మహబూబ్‌బాషా, మొలబంటి రాజశేఖర్, ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి అంతర్గత సలహాదారు సుధాకర్‌రెడ్డి, వైసిపి నాయకులు గంగవరపు శ్రీనివాసులునాయుడు, కంఠాబత్తిన రఘునాధరెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కొప్పోలు చిన్నపురెడ్డి, రహీమ్, సయ్యద్ జమీర్‌బాషా, గడ్డం శ్రీనివాసులురెడ్డి,చిల్లకూరు కృష్ణారెడ్డి, ముజీబుల్లా, వైకెపి ఏపిఎం వెంకమ్మ, ఉపాధ్యాయుడు పెమ్మసాని శ్రీనివాసులునాయుడు, పలువురు పిడిలు, పియిటిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో దద్దరిల్లిన అంగన్‌వాడీల నిరసన



### -క్యాండిల్స్‌తో కథంతొక్కిన నేతలు

### -ప్రభుత్వంపై విమర్శల వర్షం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం రాష్ట్రంలో అంగన్‌వాడీకేంద్రాల్లో పనిచేసే లక్ష మంది నిర్లక్ష్యం చేయడం అత్యంత విచారకరమంటూ ప్రభుత్వవైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆత్మకూరులో ఆదివారం రాత్రి అంగన్‌వాడీలు, సిఐటియు, ఇతర అనుబంధసంఘాల నేతలు, కార్యరక్తలు వందలాదిగా క్యాండిల్స్‌చేతబూని నినాదాలు చేస్తూ కదంతొక్కి నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ మహిళలు క్యాండిల్స్‌ర్యాలీతో ఆత్మకూరు ప్రధానరహదారిపై ద్ధరిల్లజేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం ఈనెల12వతేదీనుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె శనివారానికి 12వరోజుకు చేరుకోగా ఆదివారం క్యాండిల్స్‌ర్యాలీతో నిరసన వ్యక్తం చేశారు. 12వతేదీనుండి అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించడంతోపాటు పలురకాలుగా నిరసనలు తెలిపి శనివారం రిలేనిరాహారదీక్షలు చేపట్టి వినూత్న నిరసన వ్యక్తం చేసిన విషయం విధితమే. ఆదివారం స్థానిక ఆర్టీసీ డిపోవద్దనుండి అందరూ క్యాండిల్స్‌చేతబూని ఎల్ఆర్‌పల్లి, సోమశిలరోడ్‌సెంటర్, బిఎస్ఆర్‌సెంటర్, జెఆర్‌పేటలమీదుగా మున్సిపల్ బస్టాండువరకు ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి పి.రాధ, పట్టణసిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, కౌలురైతులసంఘ జిల్లా ఉపాధ్యక్షుడు గంటా లక్ష్మిపతి, సిఐటియు మండల అధ్యక్ష,కార్యదర్శులు ఏ.నాగయ్య, కొండమూరు హజరత్తయ్య, ఎల్ఐసి ఉద్యోగుల సంఘ నాయకుడు టి.రమేష్, యుటిఎఫ్ నాయకుడు ఎం.గంగాధరం తదితరులు మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు సమాజంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు విశేషసేవలందిస్తుండగా వారికి కనీసవేతనాలు చెల్లించకపోవడం విచారకరమని, వారు కోరుతున్నవి గొంతెమ్మకోర్కెలు కాదని, న్యాయమైన వారి కోర్కెలు ఆమోదించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు జిల్లా లో అంగన్‌వాడీకేంద్రాలన్నింటి కార్యకర్తలు, సహాయకులందరూ నిరవధికంగా సమ్మెచేస్తూ అన్ని ప్రాజెక్టు కేంద్రాల్లో నిరసనలు తెలుపుతున్నారని, కోర్కెలను ప్రభుత్వం ఆమోదించకపోగా అంగన్‌వాడీకేంద్రాల తాళాలు పగులగొట్టించి విఆర్వోలు, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బందితో కేంద్రాలను నిర్వహించడం అత్యంత దారుణంగా ఉందని వారు తీవ్రంగా విమర్శించారు. న్యాయమైన కోర్కెల సాధనకు శాంతియుతంగా తమ హక్కుగా ఉద్యమం నిర్వహిస్తుంటే అణగదొక్కేయత్నం, ప్రత్యామ్యాయత్నం చేయడం దుర్మార్గమని, ఇప్పటికైనా న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన కోర్కెలను ఆమోదించి కనీసవేతనాలు చెల్లించేలా ప్రభుత్వం ప్రకటించేంతవరకు తమ సమ్మె విరమించబోమని, మరింత ఉధృతం చేస్తామని రాధ స్పష్టం చేయగా తామంతా మద్ధతుగా నిలుస్తామని ఆయా సంఘాల నాయకులు స్పష్టంచేశారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారుడు గద్దర్‌బాబు ఆలపించిన ఉద్యమ గేయాలు అందరినీ విశేషంగా అలరించడంతోపాటు ఉద్యమానికి ఊపునిచ్చాయి. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు జి.శివప్రసాద్, ఎస్ఎఫ్ఐ నాయకుడు ఎన్.చక్రి, యుటిఎఫ్ నాయకులు శివప్రసాద్, విహెచ్‌పిఎస్ నాయకుడు పేమల వెంకటయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, సెక్టారు లీడర్లు ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌సేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై మూఖుమ్మడిగా దాడి కేసు నమోదు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని టెంకాయతోపు గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలపై బయట ప్రాంతానికి చెందిన వ్యక్తులు మూఖుమ్మడిగా దాడి చేసారని ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై కె.శ్రీకాంత్ తెలిపారు.ఎస్సై వివరాలు మేరకు మండలంలోని టెంకాయతోపు గ్రామానికి చెందిన మర్రి మురళి కి గతంలో పోలం విషయంలో వివాదాలు ఉన్నాయని ఆ పోలం వివాదం కాస్త వాళ్ళ భార్యపై తల్లిపై దాడి చేసే వరకు వచ్చిందని వారు తెలిపారు.ఇద్దరు మహిళలు ఇంట్లో ఉండగా వారిపై బయట ప్రాంతానికి చెందిన వ్యక్తులు వారి ఇంటిలోకి వచ్చి దాడి చేసి గాయపరిచారని వారు తెలిపారు.ఈ దాడిలో మర్రి మురళి తల్లి సోమ్మసిల్లి పడియారని వారు తెలిపారు.ఈ మేరకు దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

### సీఎం జగన్ కు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన నాయుడుపేట వైసార్సీపీ నాయకులు.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**ఇడుపులపాయలొని వైయస్సార్ ఘాట్ వద్ద రేపు సోమవారం జరిగే క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈరోజు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ జగన్మోహన్ రెడ్డి ని కలిసి వారికి మరియు వారి కుటుంబానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన శ్రీ కాళహస్తి నియోజకవర్గ వై యస్ ఆర్ పార్టీ పరిశీలకులు ఓడూరు . గిరిధర్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు కళత్తూరు రామ్మోహన్ రెడ్డి,నాయుడుపేట వైయసార్సీపీ పట్టణ అధ్యక్షులు మరియు మునిసిపల్ వైస్ ఛైర్మన్ 786 రఫీ, రాకేష్ రెడ్డి లు ఉన్నారు.

## యువజన విభాగం అధ్యక్షుడిగా పాలేటి నాగార్జున.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా కౌన్సిలర్ పాలేటి నాగార్జున ను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఉత్తర్వులను జారీ చేసింది.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ సీఎం జగనన్నకు ఎమ్యెల్యే సంజీవన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారిద్దరికీ రుణపడి ఉంటానని తెలిపారు.
పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని మరోసారి రుజువైందని పేర్కొన్నారు. యువతనందరినీ కలుపుకుని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, బాబు ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు తన వంతు గా శ్రమిస్తూ సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు.

## జగనన్న ఆదేశాల మేరకు సంజీవన గెలుపు కోసం శ్రమిద్దాం.



**సూళ్లూరుపేట నియోజకవర్గం సంజీవయ్యఅభిమానులు.**

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని నాయకులను కార్యకర్తలను కలుపుకొని అత్యధిక మెజార్టీ తో కిలివేటి సంజీవయ్యను గెలిపించుకోవాలని ఎన్ డి సి సి బి ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తో సూళ్లూరుపేట చెంగాలమ్మ దేవస్థానం ఛైర్మన్ దువ్వూరు బాల చంద్రరెడ్డి తో స్వయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పినా మధ్యలో కొందరు నాయకులు సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా నియోజకవర్గము గురించి తెలియని వ్యక్తుల పేర్లను తెర పైకి తెస్తున్నారనీ, దీని వలన నాయకులు, కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారని,పార్టీ కి చాలా నష్టం జరుగుతుందనీ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.
ఎమ్మెల్యే అభ్యర్థులు ఎక్కడ నుంచి పోటీ చేయాలనేది పార్టీ అధినాయకుడు జగనన్న చూసుకుంటాడని,సంజీవయ్య ను పక్క నియోజకవర్గానికి వెళ్ళమన్నాడు అంటూ వస్తున్న వార్తలు అవాస్తవమని ఆయన అభిమానులు ధీమా వ్యక్త పరుస్తున్నారు.
సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి గా సంజీవయ్య పేరును జగనన్న ఆదేశాల మేరకు పార్టీ అధిష్టానం త్వరలొనే ప్రకటిస్తుందని,
జగనన్న ఆదేశాల మేరకు సంజీవయ్య గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆశాభము వ్యక్తపరుస్తున్నారు.

## కిలివేటిని కలిసిన యువజన విభాగం నాయకులు.





**నాయుడుపేట (మేజర్ న్యూస్):** సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యను ఆదివారం నాడు ఇటీవల నూతనంగా నియమించబడిన వైఎస్సార్సీపీ యువజన విభాగం మండల అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు.సూళ్లూరుపేట నియోజకవర్గంలో నూతనంగా ఎంపిక అయినటువంటి వైఎస్ఆర్సిపి యువజన విభాగం నాయుడుపేట రూరల్ అధ్యక్షులు నాగిరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, నాయుడుపేట పట్టణ అధ్యక్షులు పాలేటి నాగార్జున, ఓజిలి మండలం అధ్యక్షులు బట్టా పృథ్వి కృష్ణ సూళ్లూరుపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తామని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పనిచేస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా సంజీవయ్య వీరికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ యువకులైనటువంటి ఈ నాయకులు ప్రజలతో మమేకమవుతూ ప్రజాసేవ చేస్తూ మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## స్వర్గీయ దబ్బల రాజారెడ్డి అన్న కుటుంబం అంటే జగనన్నకు ఎంతో ప్రేమ.



**సూళ్లూరుపేట (మేజర్ న్యూస్):** రక్తం పంచుకొని పుట్టకపోయినా తన సొంత సోదరునిగా జగనన్న దబ్బల శ్రీమంత్ రెడ్డికి ప్రేమ,ఆత్మీయ పలకరింపు తో పాటు కుటుంబ సభ్యునిగా స్థానం కల్పించారు. క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని కడప ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదివారం ఉదయం వైయస్ రాజశేఖర్ రెడ్డి సమాధి కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఏటా క్రిస్మస్ సందర్భంగా వైఎస్ కుటుంబ సభ్యులకు దబ్బల శ్రీమంత్ రెడ్డి కుటుంబ సభ్యులు కలసి శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని వైయస్ కుటుంబానికి సన్నిహితులకు మాత్రమే అవకాశం కల్పిస్తారు. ఈ నేపథ్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు దబ్బల శ్రీమంత్ రెడ్డి తెలిపారు.ఎంతో ఆప్యాయతగా పేరు పెట్టి శ్రీమంత్ ఎలా ఉన్నావు, అమ్మ మీరు ఎలా ఉన్నారు అంటూ శ్రీమంత్ రెడ్డి పిల్లలను దగ్గరికి తీసుకుని ప్రేమగా పలకరించి పిల్లలను ఆశీర్వదించారు. జగనన్న చూపిన ఆప్యాయత వాత్సల్యానికి తామంతా పులకరించిపోయామని దెబ్బల శ్రీమంత్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆనందంతో తెలిపారు.

## నెల్లూరు నగరంలో బాలుడి దారుణ హత్య.



**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని జాకీర్ హుస్సేన్ నగర్ వాటర్ ట్యాంక్ సమీపం లో నివసించే ఫరీద్ అనే 14 సంవత్సరాల విద్యార్థి, పరన్ అనే 16 సంవత్సరాలు యువకుడు వుండేవారు,ఈ ఇద్దరు యువకులు క్రికెట్ ఆడే క్రమంలో ఏర్పడిన స్వల్ప వివాదం కారణం గా ఫరన్ అనే యువకుడు ఫరీద్అనే యువకుడిని కొట్టగా(కొట్టాడా లేక తోసాడా అనేది తెలియాల్సి వుంది) ఫరీద్ తీవ్ర అస్వస్థతకు గురవ్వగా విషయం తెలుసుకున్న ఫరిద్ తల్లి తండ్రులు ఫరిధ్ ను ఆసుపత్రికి తరలించగా ఫరిద్ అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారని యువకుడి వంటిపై ఎలాంటి రక్త గాయాలు కనిపించడం లేదని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు తెలియ చేస్తామని సీఐ బాబీ తెలియ చేశారు.

# ఈస్ట్ వుడ్స్ ఇంగ్లీష్ పాఠశాలలో ప్రీ క్రిస్మస్ వేడుకలు





**వింజమూరు మేజర్ న్యూస్** బొమ్మరాజు చెరువు గ్రామ సమీపాన ఉన్న ఈస్ట్ వుడ్స్ ఇంగ్లీష్ స్కూల్ నందు ప్రీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు డి ప్రసాదుల సూచనల మేరకు మంజుల ఫైజుల్ రాణి వారి సహచరులతో కలిసి చర్చి ఆకారాన్ని ఏర్పాటు చేసి క్రిస్మస్ తాత చిత్రాలను నక్షత్రం గుర్తులు ఏర్పాటు చేసి అందంగా అలంకరించి ఎంతో ఘనంగా నిర్వహించారు అలాగే క్రిస్టమస్ బాలలను వివిధ రకాల వేషధారణలు వేయించి అందరికీ ఆకర్షితమయ్యే విధంగా వారిని తయారు చేశారు క్రిస్మస్ కేకును కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు ఎప్పుడు ఎలా జన్మించాడు ఆయన జీవితంలో అనుభవించిన కష్టాలను తెలియజేశారు అలాగే సిలువను ఏ విధంగా మూసి కఠినమైన శిక్షలకు గురై తన ప్రాణాన్ని వదిలి తిరిగి పునరుద్దానము చెంది ఏసుక్రీస్తును నమ్ముకున్న వారిని కాపాడుతూ పాపాత్ముల యొక్క పాపాలను కడిగి వేసి వారి భారాన్ని మోస్తూ ఉండేవాడని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు

# పేద మహిళలకు చీరలు పంపిణీ.చేసిన ఇశ్రాయేలు..



### క్రిమి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు.టి. ఇశ్రాయేలు..

**సంగం.మేజర్ న్యూస్.**క్రీస్తుపుట్టక (క్రిస్మస్) సందర్భంగాక్రీమీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులుటి. ఇశ్రాయేలు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పిల్లలకు బాక్స్ లు, పురుషులకు చొక్కాలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు 24 తేదీ ఆదివారంప్రత్యేకంగా సంగం పెట్రోలు బంకుఎదురుగా ఉన్న పెద్ద మహిళకు చీరలు పంపిణీ చేశారు. క్రిస్మస్ అనగా ఇచ్చుట అని అర్థం, దేవుడు యేసు ప్రభువును ఈ ప్రపంచానికి బహుమానంగాఇచ్చారు. యేసు ప్రభువు లేనిదే,ప్రజలకు రక్షణ లేదు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఏసుప్రభువును తెలుసుకోవాలని తెలుసుకోవాలని, దేవుడు ఏసుక్రీస్తును పంపిన బహుమానంగా మనము స్వీకరించి తమకు ప్రతి ఒక్కరు కలిగిన దానంలో సహాయము చేయాలని, పేదవారిని ఆదుకోవాలని దీని ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ సిపి యువజన అధ్యక్షులు.ఊటుకూరు..

### ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డికి కృతజ్ఞతలు...

### మండల వైసిపి నేత కే. రఘునాథ్ రెడ్డి..



**సంగం. మేజర్ న్యూస్.** వైఎస్ఆర్సిపి విభాగం సంగం మండల అధ్యక్షులుగా ఊటుకూరు జనార్ధన్ రెడ్డి ని నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం జనార్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ దివంగనేత మేకపాటి గౌతమ్ రెడ్డి అడుగుజాడల్లో నడిచానని,ఇప్పుడైతే ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నమ్మిన బంటుగా పని చేసినందుకు గాను నా మీద నమ్మకంతో వైఎస్ఆర్సిపి యువజన విభాగం మండల అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మండల వైసీపీ సీనియర్ నాయకులు కే రఘునాథ్ రెడ్డికి, మండల కన్వీనర్ పులగం శంకర్ రెడ్డికి,మండల నాయకులు,అభిమానులకు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# సమస్యల పరిష్కారానికే రచ్చబండ



**ఉదయగిరిమేజర్ న్యూస్:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించే దుకే రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగో పాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అన్నంపల్లి బోడబండ పుల్లయ్య పల్లి గ్రామాలతోపాటు ఎస్సీ, కాలనీల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉన్న సోమశిల జలాలను అన్నం పల్లి మళ్లించాలని విజ్ఞప్తి చేశారు , భూములు మంజూరు చేయాలని, సోమశిల జలాలను మెట్ట ప్రాంతానికి తీసుకురావాలని కోరారు. స్పందించిన ఆయన త్వరలో ఘాట్రోడ్డు నిర్మాణం పూర్తి చేయడంతో పాటు సోమశిల జలాలను తీసుకొస్తామని, అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడతామ న్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ జీ.ఓబులరెడ్డి, మాజీ మండల వైసీపీ కన్వీనర్లు అక్కి భాస్కర్రెడ్డి, మూలె సుబ్బారెడ్డి, సర్పంచులు సర్పంచ్ కల్లూరి శ్యామలాదేవి, కె.వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కె.కృష్ణారెడ్డి. నాయకులు అక్కులరెడ్డి, కొండా రాజమోహన రె డ్డి, రోహిత్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ



**వింజమూరు మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గం లోని 209 చర్చిలకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 23 వేల స్వీట్ బాక్స్ లను అందజేశారు ట్రస్ట్ మేనేజర్ మన్నెం మధు రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంత డి ఎం అండ్ హెచ్ ఓ కె మాశిలామణి చేతుల మీదుగా ఈ పంపిణీ జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల పేద ప్రజలకు అండగా ఉంటూ అనేక కార్యక్రమాలను రూపొందించుకుని అమలు చేస్తున్నారు అని తెలిపారు పేద ప్రజలకు ఆరోగ్యం అందించేందుకు సంజీవని ఆరోగ్య రథం ద్వారా అనేక మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారన్నారు అదేవిధంగా పేదవారికి పట్టెడన్నం పెట్టేందుకు అన్నా క్యాంటీన్ నిర్వహిస్తూ ఎంతో ఆధారంగా ఉన్నారన్నారు యువతకు ఉపాధి చూపించేందుకు ఉచిత డ్రైవింగ్ ఉచిత కుట్టుమిషన్ల శిక్షణ అందిస్తూ అనేక విధాలుగా తోడ్పడుతున్నారని తెలిపారు అందులో భాగంగానే చర్చిలకు వచ్చే పేదలకు క్రిస్మస్ సందర్భంగా స్వీట్స్ అందించేందుకు ముందుకు వచ్చి వేలాది రూపాయల ఖర్చుతో వారికి స్వీట్లు అందిస్తున్నారని క్రిస్మస్ సందర్భంగా ఈ స్వీట్లు పంపిణీ చేశారని ఇంతటి ఉదాత్తమైనా ఆయనకు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు భగవంతుడు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మహేష్ బోసు మహేష్ పవన్ ట్రస్ట్ సిబ్బంది తదితరులు ఉన్నారు

### వైఎస్ఆర్సిపి జిల్లా మహిళా

### సంయుక్త కార్యదర్శిగా నాగమణి



**వింజమూరు మేజర్ న్యూస్** నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా సంయుక్త కార్యదర్శిగా వింజమూరు నార్త్ హరిజనవాడ కు చెందిన కోట నాగమణి నియమితులైనట్లు మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాసరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా నాగమణి ఈ పదవి రావడం పట్ల ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి మండల కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డికి జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డికి ఇతర వైఎస్ఆర్సిపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# జిల్లా బీసీ సెల్ కార్యదర్శిగా భోజనపు గోపి

**వింజమూరు మేజర్ న్యూస్** నెల్లూరు జిల్లా వైయస్సార్సీపి బీసీ సెల్ కార్యదర్శిగా వింజమూరు బీసీ కాలనీకి చెందిన భోజనపు గోపి నియమితులైనట్లు మండల వైసీపీ కన్వీనర్ రేవు నూరి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ ఈ పదవి ఎంతో గురుతరమైనదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీలకు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన అవలంబిస్తున్న సామాజిక సాధికారత మరియు ఆయన ప్రజా రంజక పాలనకు నిదర్శనం అన్నారు ఈ పదవి రావడానికి ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి కన్వీనర్ శ్రీనివాసరెడ్డి జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి లకు ఇతర వైసీపీ నేతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు

# ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి..



## ఇందిరమ్మ రాజ్యం రావాలి..

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.కొల్లూరు ప్రసాద్..

**సంగం. మేజర్ న్యూస్.** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ జీవం పోసుకుందని, ఆంధ్రప్రదేశ్లో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని ని చేసుకుందామని సంఘం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరు ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోనియాగాంధీ,రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ నాయకత్వంలో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన నెల్లూరులోని ఇందిరా భవన్ లో సమీక్ష సమావేశంలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్. వలిని ఘనంగా సాల్వో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ చేవూరు దేవకుమార్ రెడ్డి, ఆత్మకూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చేవూరు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని మండల ప్రెసిడెంట్లు సమావేశమై కాంగ్రెస్ పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాల అనే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారని తెలిపారు.ప్రతి పంచాయతీ నుంచి,మండలాలు, నియోజకవర్గాలు, జిల్లా స్థాయి వరకు పునాదులు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని,ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికునుల పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అప్పటి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ నాయకత్వంలో అన్ని కులాలు మతాలకు మార్గదర్శక నిలిచిందని అలాంటి ఇందిరమ్మ రాజ్యం మనం చూడబోతామని ఆయన జోష్యం చెప్పారు. మండలంలోని అన్ని కులాలు వారిని కలిసి వారి సమస్యలు తెలుసుకొని అధికారులు దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని చెప్పారు. ప్రతి సమస్యను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని ఆకాశిస్తున్నానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# ఉధృతంగా అంగన్‌వాడిల సమ్మె



## - పలువురి సంఘీభావం

**గూడూరు, మేజర్‌న్యూస్** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించుకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుండడంతో సమ్మెను ఉధృతం చేస్తామని సంఘాలు హెచ్చరించడం జరిగింది. ఆదివారం గూడూరులో అంగన్వాడీ కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలు13వ రోజుకు చేరుకుంది. నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు తాళాలు ప్రభుత్వం పగలగొట్టించి లబ్ధిదారులకు రేషన్ అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనిఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని లబ్ధిదారులకు రేషన్ ఇవ్వలేని సచివాలయ ఉద్యోగులపై ఏమి చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ లపై కక్ష సాధింపు విడనాడాలని వారి సమస్యలు పరిష్కరించే విధంగా చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. శిబిరం వద్దకు గూడూరు రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్ తమ పూర్తి మద్దతు తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం వెంటనే వారి న్యాయపరమైన సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల అధ్యక్షురాలు ఏ ఇంద్రావతి, సీనియర్ నాయకులు టి వెంకటరామిరెడ్డి, గూడూరు సిఐటియు పట్టణ అధ్యక్షులు బి.వి రమణయ్య, కార్యదర్శి యస్ సురేష్, బి చంద్రయ్య, సెక్టార్ లీడర్లు లక్ష్మీ,పెంచలమ్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ తాళమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి .



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** గూడూరు పట్టణంలోని గూడూరు గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ తాళమ్మ దేవస్థానంలో. ఆదివారం. గూడూరు శ్రీ శ్రీ శ్రీ తాళమ్మ అమ్మవారి నూతన దేవస్థానం హడక్ కమిటీ కొరకు తీర్మానసమావేశం.నిర్వహించారు.గౌరవ సలహాదారులుతిరకాల నాగయ్య గౌడ్ అన్నం రఘు రామయ్య గౌడ్, పంది ధనుంజయ్ గౌడ్.అధ్యక్షతన నూతన హడక్ కమిటిని ఎన్నిక కోసం. గౌడ్ పెద్దలు గౌరవ సలహా దారులు ఆదేశాలు మేర నూతన హడక్ కమిటిని నియమించడం జరిగినది.గౌడ్ పెద్దలు సమక్షంలో.నూతన హడక్ కమిటిని ప్రకటించడం జరిగినది.

నూతన హడక్ కమిటి సభ్యులు :

1. చిట్టెం శ్రీనివాసులు గౌడ్
2. కమిటీ రఘురామ్ గౌడ్
3. మూలం రాంమోహన్ గౌడ్
4. మూలం మస్తానయ్య గౌడ్
5. తాత సునీల్ గౌడ్6. అన్నం మురళి గౌడ్ ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ. తాళమ్మ దేవస్థానం లో వెలిసి ఉన్న గంగమ్మ దేవాలయం పూర్తిగ దెబ్బ తినడం తో. పెద్దలు మారుబోయిన సుబ్బరావు గౌడ్ సహకారం తో గంగమ్మ దేవస్థానం నిర్మాణం కొరకు. ఆసక్తిని కనబరచడంతో సుబ్బారావు ను నూతన హడక్ కమిటి సభ్యులు సన్మానం చేశారు.దేవస్థానం యొక్క బాధ్యత మరియు ఉత్సవం యొక్క నిర్వహణ నూతన హడక్ కమిటి సభ్యుల సమక్షంలో నిర్వహించే విధంగా తీర్మానం చేశారు.

## ఆడుదాం ఆంధ్ర తో క్రీడా ప్రతిభ గుర్తింపు.

**విడవలూరు మేజర్ న్యూస్.**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో గ్రామస్థాయిలో యువతీ యువకుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసుకునే అవకాశం ఉందని వారిని సర్పంచ్ రావేల మల్లికార్జునరావు తెలిపారు ఈ సందర్భంగా ఓరిని గ్రామంలో ఆదివారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బ్యాడ్మింటన్ తాత్కాలిక పోటీలను



నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుంచి పోటీలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని పోటీలు లలో పాల్గొనే విధంగా క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి లు పాల్గొన్నారు.

# ప్రైవేట్ బస్సులో నగదు స్వాధీనం

## - హవాలా మనీ..?

## - విచారిస్తున్నాం..డిఎస్పి



**గూడూరు, మేజర్‌న్యూస్** 16వ నంబరు జాతీయ రహదారిపై వాహనాల తనిఖీల్లో ఎటువంటి లెక్కలు లేకుండా బస్ లో తరలిస్తున్న 55 లక్షల 87 వేల రూపాయల నగదును సీజ్ చేయడం సంచలనం రేపింది. ఆదివారం ఉదయం జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో హైదరాబాద్ నుండి చెన్నై వైపు వెళ్లే ప్రైవేటు ట్రావెల్ బస్సులో అనుమానస్పదంగా గుర్తించినట్లు డిఎస్పి సూర్యనారాయణరెడ్డి తెలిపారు. పక్కా సమాచారంతో రూరల్ సిఐ దశరథరామారావు ఆద్వర్యంలో సిబ్బంది తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రూరల్ పోలీసులకు వచ్చిన సమాచారంతో బస్సులో తనిఖీ చేయగా బస్సు బెడ్ షీట్ల క్రింద ఉంచిన నగదును గుర్తించామని అన్నారు. ప్రైవేటు బస్సులో 55 లక్షల 87 వేల రూపాయలను పోలీసులు సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నగదుకు ఎటువంటి పత్రాలు చూపించక పోవడంతో సీజ్ చేశామని వెల్లడించారు.. బంగారం కొనుగోలుకు కోసం చెన్నైకు నగదును తీసుకు వెళ్తున్నట్లు సంబంధిత వ్యక్తులు వెల్లడించినట్లు డిఎస్పి తెలిపారు. అయితే ఈ నగదు హవాల సొమ్ము అయి ఉంటుందని పోలీసు వర్గాలు వెల్లడిస్తున్నాయి. హవాల వ్యవహారాలు నిర్వహించే వారు ఇలాగే నగదు తరలిస్తుంటారని పేర్కొంటున్నారు. ఏదిఏమైనా విచారణలో తేటతెల్లం అయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశంలో గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి తో పాటు రూరల్ సీఐ దశరథ రామారావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన సిపియం నాయకులు.



**గూడూరు, మేజర్‌న్యూస్** చిల్లకూరు మండల పరిధిలోని కడివేడు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థిని కుంటుంబాన్నిసిపిఎం నాయకులు పరామర్శించారు. రెండు రోజుల క్రితం పాఠశాలకు వెళ్లుతున్న చిన్నారి మధులత (8) ను అతివేగంతో వెళ్తున్న బైకు ఢీకొనడంతో మృతి చెందింది. ఆ విషయం తెలిసుకొన్న సిపిఎం నాయకులు జోగి శివకుమార్, బివి రమణయ్యలు ఆ గ్రామానికి చేరుకొని కుటుంబాన్ని అక్కున చేర్చుకొని పరామర్శించడం జరిగింది. ప్రమాద సంఘటన జరిగి ఐదు రోజులు కావస్తున్న ఇంతవరకు సంబంధిత అధికారులు కాని ప్రజా ప్రతినిధులు ఎవరు ఆ కుటుంబాన్నిఆదుకునేందుకు చర్యలు తీసుకోక పోవడం సిగ్గు చేటన్నారు. సంబంధిత అధికారులు, వెంటనే స్పందించి మృతికి కారకులైన ముద్దాయిలను వెంటనే అరెస్టు చేసి, మరణించిన దళిత కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా 10 లక్షల రూపాయలు" అందచేయాలని వారు డిమాండ్ చేయడం జరిగింది.

# రూరల్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కృషి - ఎంపీ ఆదాల



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు రూరల్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. గడిచిన ఎనిమిదేళ్ల కాలంలో తాను ఇంచార్జీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దాదాపు 150 కోట్ల రూపాయల నిధులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలను చేయడం జరిగిందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 28వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో నూతనంగా నిర్మాణం చేసిన సిమెంట్ రోడ్లను ప్రారంభించడం జరిగింది. అనంతరం శాంతినగర్ లో 28వ డివిజన్ అధ్యక్షులు నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటి వరకు 150 కోట్ల రూపాయల నిధులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 18 గ్రామపంచాయతీలలో, 26 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం జరిగింది అన్నారు. . చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిలను శాంతినగర్ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ అధ్యక్షులు టీవీఎస్ కమల్, 28 డివిజన్ కన్వీనర్లుసురేష్ రెడ్డి, వెంకట శ్రీధర్, రమణయ్య, కృష్ణ ప్రసాద్, మల్లికార్జున, కృష్ణ మోహన్ రెడ్డి, మోహన్ నాయుడు, శివరామ కృష్ణా తదితరులతోపాటు కార్పొరేటర్లు షేక్ సత్తార్, తాళ్లూరు అవినాష్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ రియాజ్, పార్టీ సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, ఏసు నాయుడు, ఐరెడ్డి సుబ్బారెడ్డి, బోయిల్ల ఆదిరెడ్డి, నండూరి హరిత రెడ్డి, ముంగమూరు భార్గవి రెడ్డి, యాకసిరి శరత్ చంద్ర, తురక సూరిబాబు, కొండ సాయిరెడ్డి సిహెచ్ సూరిబాబు, అమర్నాథ్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి బెజవాడ మేఘనాథ్ సింగ్, బాబ్జి యాదవ్, కొండేటి శివారెడ్డి, పుల్లూరు చంద్రమౌళి, దువ్వూరు భాస్కర్ రెడ్డి, ఏ వినోద్ కుమార్ రెడ్డి, ముత్తంగి రామయ్య, మాదా బాబు, పార్థసారథి, కొండేటి నరసింహారావు,జాకీర్, హంషిద్ అలీ, అజీజ్ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కావలి మండల నూతన కార్యవర్గం ఎన్నిక.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణ కోపరేటివ్ కాలనీలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల నందు ఆదివారం కావలి మండలం నకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సర్వ సభ్య సమాజం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు . కావలి మండల అధ్యక్షునిగా కె రఘునాథరావు , ప్రధాన కార్యదర్శిగా బూచి మధుసూదన్ రావు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అన్నవరం హనుమకుమార్ తన అనుచరులతో ఏపీ టిఎఫ్ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామారావు, రఘునాథ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు పువ్వాడ వెంకటేశ్వర్లు , గొబ్బెళ్ళ కృష్ణయ్య,



జిల్లా నాయకులు వైవి నాగేశ్వరరావు మరియు పెద్ద సంఖ్యలో కావలి మండల టీచర్స్ , ఏపిటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోజు రోజుకి కావ్య మీద పెరుగుతున్న ప్రజాభిమానం.





## కావ్య ఇంటి దగ్గర పండుగ వాతావరణం.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణము లో ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి మీద ప్రజాభిమానం రోజు రోజుకి పెరుగుతుందని చెప్పుకోవడానికి ఉదాహరణ రాత్రి జెండా చెట్టు జరిగిన దగ్గర జరిగిన గంధ మహోత్సవంలో ముస్లిం యువత, పెద్దలు భారీ సంఖ్యలో ఆయనకి స్వాగతాలు పలకడం అక్కడ ముస్లిం యువత కేరింతలు నినాదాలతో ఆ ప్రదేశము ఆ ప్రాంతమంతా దద్దరిల్లినట్టుగా చూసాం. అలాగే ఆదివారం కూడా ఆయన గృహానికి బోగోలు మాజీ ఎంపీటీసీ సభ్యులు అలాగే ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని, ఆయనకి పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, వారు కృష్ణారెడ్డిని ఆశీర్వదించడం చూస్తుంటే అక్కడికి విచ్చేసిన వారు ఆ దృశ్యాన్ని వీక్షించడం చూస్తుంటే ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు అంటే కావలి నియోజకవర్గంలో కావ్య కృష్ణారెడ్డి పట్ల ప్రజలలో ఇంతటి అభిమానము ఆప్యాయత సంబంధాలు ఉన్నాయా..? అనే ఆశ్చర్యాన్ని కలిగించడం విశేషం. వచ్చిన ప్రతి ఒక్కరు కూడా అత్యధిక మెజార్టీతో మీ గెలుపు ఖాయమని వారు దీవించడం కూడా కొసమెరుపు. మరి రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఎలా తీర్పునిస్తారనేది విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేకాకుండా ఉపాధ్యాయులు సంఘాలు కూడా కావ్య కృష్ణారెడ్డిని కలవాలని ఎంతో ఎదురుచూస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. త్వరలోనే అన్ని ఉద్యోగ సంఘాలు, కార్మిక సంఘాలు, కూడా ఆయన్ని కలవడానికి కూడా ఎదురుచూస్తున్నట్లు సమాచారం.

# రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు ఘన సన్మానం





**నెల్లూరు కలెక్టరేట్ ,(మేజర్ న్యూస్)** జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా 70 సంవత్సరాలు వయసు పూర్తి చేసుకున్న 24 మంది రిటైర్డ్ ఆర్ టి సి ఉద్యోగులను ఘనంగా సన్మానించినట్టు ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యం ఆర్ రెడ్డి తెలిపారు.డిశంబర్ 17 వ తేది జాతీయ పెన్షనర్ల దినోత్సవ%శీ% జరుపుకోవాల్సి ఉండగా నెల్లూరులో భారీ వర్షాల కారణంగా వాయిదా వేసి, ఈరోజు ఆర్ టి సి ఆవరణలోని సంస్థ కార్యాలయం లో ఆదివరం నిర్వహించామని, ఈ సందర్భంగా 2024 సంవత్సరం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించామన్నారు. పెన్షనర్ల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తెస్తు వాటి పరిష్కారానికి అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. సంస్థలో టి టి ఐ గా రిటైర్అయి 83 సంవత్సరాల వయసులో కూడా ఉత్సాహంగా ఉన్న టి సాంబశివరావు ఇతరులకు ఆదర్శమన్నారు.

# నేరస్థులని కాపాడుతున్న ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి.

### పోలీసులకు జీతాలు ఇస్తుంది ప్రభుత్వమా,

### ఎమ్మెల్యే నా...?

### అఖిలపక్ష నేతలు ఫైర్.



**నెల్లూరు,మేజర్‌న్యూస్:**కావలి నియోజకవర్గంలో హత్యలు ,దాడులు, దౌర్జన్యాలు ఎక్కువైపోయాయని వీటికి పాల్పడుతున్న వారందరూ కూడా వైసీపీ పార్టీకి చెందిన నాయకులే అని వీరిని మందలించాల్సిన ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, వారిని కాపాడే పనిలో ఉంటే, పోలీసులు మాత్రం ఎమ్మెల్యే చెప్పిందే శిరోధార్యం అంటూ పనిచేస్తున్నారని వీరికి జీతాలు ప్రభుత్వం ఇస్తుందా లేక ఎమ్మెల్యే ఇస్తున్నారా... అనిఅఖిలపక్ష నేతలు చింతాల వెంకట్రావు (కాంగ్రెస్ )పసుపులేటి పెంచలయ్య (సిపిఎం) కరవది భాస్కర్ (న్యూ డెమోక్రసీ) కొప్పర్తి నాగరాజు (సిపిఐ) పొబ్బా సాయి విటల్ (జనసేన ) బలిజేపల్లి వెంకటేశ్వర్లు రైతు సంఘం నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం పట్టణంలోని జర్నలిస్టు క్లబ్ నందు వారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కావలి నియోజకవర్గం లో వైసీపీ నాయకుల ఆగడాలు ఎక్కువైపోయాయని వీరిని ఆదిలోనే నిరోధించాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించబట్టే ముసునూరు ఆటోనగర్ లో జరిగిన సూరిశెట్టి సురేష్ హత్యకు కారణమైనదని తెలిపారు . గతంలో ముసునూరుకు చెందిన కరుణాకర్ ను, ఉలవపాళ్ల పెట్రోల్ బంకులో పనిచేస్తున్న గోచిపాతల తేజ, పైడి హర్షపై , దాడులు చేసింది వైసీపీ పార్టీకి చెందిన వారే అన్నారు. నేడు సూరిశెట్టి సురేష్ హత్య కేసులో కూడా పాలుపంచుకుంది పుల్లా సుబ్బారెడ్డి , చలంచర్ల విజయకుమార్ వైసీపీ పార్టీకి చెందిన వారేనని అన్నారు. ఇలా దాడులు జరుగుతూ ఉంటే ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి మా పార్టీకి సంబంధం లేదంటూ చేతులు దులుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. సూరిశెట్టి సురేష్ , సుబ్బారెడ్డిల ఇంటి విషయం గొడవ కూడా ఎమ్మెల్యే ప్రతాపరెడ్డికి పోలీసులకు ముందుగానే తెలిసన్నారు. పోలీసులు ముందుగానే వీరిని మందలించి ఉంటే ఈ హత్య జరిగేది కాదన్నారు. పోలీసులు ప్రైవేట్ పంచాయతీలు చేస్తూ డబ్బులు వసూలు చేసుకుంటున్నారని తెలిపారు. నేరాన్ని ప్రోత్సహించటం కూడా చట్టరీత్యా నేరమని ఈ హత్య కేసులో ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, పోలీసులు కూడా నేరస్తులన్నారు . పోలీసులు ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ బాధితులకు న్యాయం చేయకపోగా వచ్చిన వారి దగ్గరే లంచాలు తీసుకుంటుంటే న్యాయం చేసేది ఎవరన్నారు. మీరు ప్రభుత్వం దగ్గర కాకుండా ఎమ్మెల్యే దగ్గర జీతాలు తీసుకుంటే మీరు ఏమి చేసినా ప్రశ్నించమని తెలిపారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై పోరాడుతున్న అఖిలపక్ష నేతలను కూడా ఎమ్మెల్యే బెదిరించటం, పోలీసులు బెదిరించటం సరికాదన్నారు. మీరు మమ్మల్ని బెదిరించినా వాస్తవాలు కావలి పట్టణ ప్రజలకు తెలుసు అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డిని ప్రజలు ఓడించటం ఖాయమన్నారు. గతంలో కూడా మన్నంగదిన్నె గ్రామానికి చెందిన కాపు నాయకుడు జింకల మాలకొండయ్యని చంపింది కూడా చలంచర్ల విజయ్ కి చెందిన బంధువులే అన్నారు. ఈ కుటుంబానికి నేర చరిత్ర ఉందన్నారు. ఇంత దారుణానికి వడిగట్టిన వీరిపై కఠిన చర్యలు తీసుకుని సూరిశెట్టి సురేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.